వెల్దండలోని కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యం

అకాల వర్షంతో తడిసిన ధాన్యం

నర్మెట, డిసెంబర్ 8: మండలంలో శనివారం రాత్రి కురిసిన వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసింది. వెల్దండలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో పూర్తి స్థాయిలో ధాన్యం తూకం వేయలేదు. దీంతో రైతులు వడ్లను ఆరబోయగా వర్షంతో తడిసిపోయాయి. అకాల వర్షంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. టార్పాలిన్ కవర్లు సమయానికి అందుబాటులో లేకపోవడం, ధాన్యం ఆరబోసేందుకు కల్లాలు లేవని పలువురు రైతులు ఆందోళన చెందారు. తడిసిన ధాన్యానికి కూడా ప్రభుత్వం మద్దతు ధర కల్పించాలని వారు కోరారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం చేస్తున్న స్నేహితులు

రఘునాథపల్లి, డిసెంబర్ 8: మండంలోని కోమల్ల గ్రామానికి చెందిన ఎలిమినేటి రవీందర్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న 1994-95 పదో తరగతి బ్యాంచ్‌కు చెందిన స్నేహితులు ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.15 వేలు ఆర్థికసాయంతోపాటు 50 కిలోల బియ్యం అందించారు. చిన్ననాటి స్నేహితుడు మృతి చెందడం బాధాకరమని వారు పేర్కొన్నారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంకెన అన్నపురెడ్డి, తాళ్లపల్లి వెంకటస్వామి, భద్రయ్య పాల్గొన్నారు.

అపూర్వ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

నర్మెట, డిసెంబర్ 8: మండలంలోని మచ్చుపహాడ్‌లో 2004-05 సంవత్సరంలో జడ్పీఎస్ఎస్ స్కూల్‌లో చదివిన పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నప్పుడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు, మెమోంటోలతో సన్మానించారు. పాఠశాలలో చదివిన రోజుల్లో గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుండెటి రాంచందర్, కొంపెల్లి అంబేద్కర్, రామకృష్ణారెడ్డి, రాయరపు కనకరాజు, చింతకింది ప్రభాకర్, గొల్లపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పలువురి పరామర్శ

రవి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

చిల్పూరు, డిసెంబర్ 8 : మండలంలోని మల్కాపూర్ బ్యాంకులో క్యాషియర్‌గా పని చేసిన బత్తిని రవి ఏడాది క్రితం హఠాన్మరణం చెందారు. ఈ నేపథ్యంలో ఆదివారం సంవత్సరీకం జరిగింది. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను పలువురు పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలెపల్లి రంజిత్‌రెడ్డి, పసుల వెంకటేశ్, బోగి రాజయ్య, నామాల మల్లేశం, బత్తిని ఎల్లయ్య, బత్తిని యశ్వంత్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

SKY ASSOCIATES- WANTED
★Area collection executives, Telecallers,Experience is not required Locations: warangal, Narsampet,wardhannapeta, thorrur,parkal , mulugu,Ghanpur,-Cont 9491465729
NTW-332306

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాదించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

క్రికెట్ జిల్లా జట్టు ఎంపికలు

నయీంనగర్, డిసెంబర్ 8 : హైదరాబాద్‌లో జరుగనున్న అండర్-14 పోటీల్లో పాల్గొనే ఉమ్మడి వరంగల్ జిల్లా క్రికెట్ జట్టు ఎంపిక పోటీలు ఈ నెల10న హనుమకొండ రెడ్డిపురంలోని టీవీవీస్ సుఖాంత్ క్రీడా మైదానంలో నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. 1 సెప్టెంబర్ 2010 నుంచి 31 ఆగస్టు 2012 మధ్య జన్మించిన వారు అర్హులని, క్రీడాకారులు డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్, బోనోఫైడ్, ఆధార్‌కార్డుతో పాటు సొంత క్రికెట్ కిట్‌తో సెలెక్షన్‌కు రావాలని కోరారు.

మహిళ మృతి

ఆత్మకూరు, డిసెంబర్ 8 : ఆత్మకూరుకు చెందిన బయ్యా శాంత (55) చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు. ఈ నెల 7వ తేదీన గూడెప్పాడ్ క్రాస్ వద్ద రోడ్డు దాటుతుండగా టిప్పర్ ఢీకొట్టగా, శాంతకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను 108 అంబులెన్స్‌లో వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

రేషన్ బియ్యం సీజ్

ఐనవోలు, డిసెంబర్ 8 : అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని పంథిని శివారు చింతకుంట క్రాస్ మీదుగా అక్రమంగా రేషన్ సరఫరా చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఎస్సై సిబ్బందితో కలిసి సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అనుమతులు లేకుండా ఆటోలో తరలిస్తున్న సుమారు 40 కేజీల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బియ్యం విలువ సుమారు రూ.4,800 ఉంటుందని చెప్పారు.

నీళ్లు లేక బోసిపోయిన జనగామ మండలం పెంబర్తిలోని చెరువు

ఎల్లంలలో ఎండిన పంట పొలాలు

రిజర్వాయర్ ఉన్నా అందని సాగునీరు

- చెరువులను నింపని సర్కారు
- సాగునీరందక బీడుగా వేలాది ఎకరాల పంట పొలాలు

జనగామ రూరల్, డిసెంబర్ 8 : ఏడాది క్రితం గ్రామాల్లో ఏ చెరువును చూసినా గోదావరి జలాలతో కళకళలాడేవి.. నిండు కుండలా జలాశయాలు దర్శనమిచ్చేవి.. పంట పొలాలతో పల్లెలు పచ్చగా ఉండేవి.. నేడు పరిస్థితి ఇందుకు భిన్నంగా మారింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేవాదుల రిజర్వాయర్లను సక్రమంగా వినియోగించడం లేదు. రిజర్వాయర్లలో నీళ్లున్నా అన్ని గ్రామాల చెరువులకు నీటిని తరలించకపోవడంతో యాసంగి సీజన్‌లో పొలాలు బీడుగా మారుతున్న దుస్థితి జనగామ మండలంలో నెలకొంది. వివరాల్లోకి వెళ్తే.. నర్మెట మండలంలోని బొమ్మకూరు(దేవాదుల) రిజర్వాయర్ నుంచి ఏటా రెండు సార్లు చెరువులకు కాల్వల ద్వారా సాగునీరందించేవారు. కొన్ని నెలలుగా పలు గ్రామాల రైతులు సాగునీటి కోసం ఆందోళన చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం, నీటిపారుదల శాఖ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇటీవల బొమ్మకూరు రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసినా నర్మెట, జనగామ మండలాల్లోని కొన్ని గ్రామాలకు మాత్రమే అందుతున్నాయి. ఫలితంగా అనేక గ్రామాల్లో పంట పొలాలకు నీరందక బీడుబారుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు.

1500 ఎకరాలకు అందని సాగునీరు

జనగామ మండలంలోని పలు గ్రామాలకు దేవాదుల కాల్వలు ఉన్నాయి. బొమ్మకూరు రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేస్తున్నా చివరి వరకూ అందడం లేదు. ఫలితంగా పెద్దపహాడ్, వడ్లకొండ, ఎర్రగుంటతండా, గోపరాజుపల్లి, ఓబుల్‌కేశ్వాపూర్, పెద్దరాంచర్ల, సిద్దెంకి, ఎల్లంల, పెంబర్తి, యశ్వంతాపూర్, చౌడారం గ్రామాల్లో సుమారు 1500 ఎకరాలకు సాగునీరు అందడం లేదు. దీంతో ఆయా గ్రామాల్లోని చెరువులను నింపకపోవడంతో యాసంగి సీజన్‌లో వరి సాగు ఇబ్బందికరంగా మారిందని రైతులు చెబుతున్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వంతోపాటు సంబంధిత అధికారులు పరిశీలించాలని వారు వేడుకుంటున్నారు. గోదావరి జలాలు సమృద్ధిగా ఉన్నందున దేవాదుల రిజర్వాయర్ నీటిని చివరి ఆయకట్టు వరకు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

మల్లారెడ్డి మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటు

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి, డిసెంబర్ 8: వాకిటి మల్లారెడ్డి మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండల కేంద్రానికి చెందిన పత్తి వ్యాపారి వాకిటి మల్లారెడ్డి(59) ఆనారోగ్యంతో శనివారం ఉదయం మృతి చెందారు. ఇతను ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ డైరెక్టర్ వాకిటి శశిరేఖ భర్త. మూడు దశాబ్దాలుగా మండల కేంద్రం లో పత్తి వ్యాపారం చేస్తున్నారు. ఈ క్రమంలో మల్లారెడ్డి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మల్లారెడ్డితో ఉన్న అనుబంధాన్ని ఆయన గుర్తు చేశారు. మల్లారెడ్డి మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన మద్దికుంట్ల వెంకటేశ్ ఆనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, నాయకులు మల్యాల పరశురాములు, గుండెవేని శ్రీకాంత్, పడిశే ఆశోక్, గిలకత్తుల కొమురయ్య, మజ్జిగ కుమారస్వామి, లకావత్ వెంకట్, సురేశ్, నాగరాజు, మాటూరి యాకయ్య, పాపిరెడ్డి, రమేశ్‌రావు ఉన్నారు.

అమ్మవారికి పూజలు చేస్తున్న నాయకులు

ఏనెబావిలో దుర్గామాత ఉత్సవాలు

లింగాలఘనపురం, డిసెంబర్ 8 : మండలంలోని ఏనెబావిలో దుర్గామాత ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, నాయకులు ఏలె నరసింహమూర్తి, ప్రవీణ్‌కుమార్, చౌదరపెల్లి విజయ భాస్కర్, మార్పు శ్రీనివాస్‌రెడ్డి, శరభారెడ్డి, బుషి గంపల అంజనేయులు,పుట్ట సిద్ధులు, కొత్తకొండ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

గోపా మండల నూతన కార్యవర్గం ఎన్నిక

రాజేశ్వర్‌గౌడ్

తరిగొప్పుల, డిసెంబర్ 8: గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్(గోపా) మండల నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడి తాళ్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా జొన్నగోని కిష్టయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా వంగ రామరాజు, కార్యదర్శులుగా నాగపురి కిషన్ గౌడ్, పొగాకుల రవి, మూల మహేశ్, తీగల బయ్యన్న, నాగపురి వీరస్వామి, కోశాధికారిగా పలుచని సుధాకర్, సలహాదారులుగా పలుచని రమేశ్, బొమ్మన శ్రీనివాస్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాలు అభినందనీయం

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

రఘునాథపల్లి, డిసెంబర్ 8: లయన్స్‌క్లబ్ సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని పలువురు పేర్కొన్నార. రఘునాథపల్లి లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ మర్కాల యాదిరెడ్డి బావమినుముల యాదవరెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు మనోజ్ కుమార్‌రెడ్డి ఆదివారం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. తల్లి రమ సౌజన్యంతో వీటిని అందజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కందుల అనిల్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మర్కాల యాదిరెడ్డి మాట్లాడారు. చలికాలంలో వృద్ధులకు చేయూతనివ్వడం హర్షణీయమన్నారు. యాదవరెడ్డి రెండో వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్‌లోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి కోళ్ల రాజుగౌడ్, సభ్యులు శ్రీకాంత్, శంకర్‌రెడ్డి, రవికుమార్, శైలజ, యాదిరెడ్డి, కృష్ణకుమార్, రహీం పాషా, కర్ణాకర్, శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి, నవీన్, సురేందర్‌రెడ్డి, గణేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

అనారోగ్యంతో కోడూరు మాజీ సర్పంచ్ చంద్రయ్య మృతి

మృతదేహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

రఘునాథపల్లి డిసెంబర్ 8: అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి చెందిన ఘటన మండలంలోని కోడూరులో ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దుబ్బాక చంద్రయ్య (70) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కుటుంబసభ్యులు చంద్రయ్యను ప్రైవేట్ దవాఖానలో చేర్చగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. దీంతో కోడూరులో విషాదం నెలకొంది. అందిరితో కలివిడిగా ఉండే చంద్రయ్య మృతి గ్రామానికి తీరనిలోటని పలువురు పేర్కొన్నారు.

మృతుడి కుటుంబానికి పలువురి పరామర్శ

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ చంద్రయ్య మృతి చెందడంతో పలు పార్టీలకు చెందిన నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. నాయకులు మాట్లాడుతూ మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వ సహకారంతో ఆదుకునేందుకు కృషి చేస్తామన్నారు. పరామర్శించిన వారిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు లింగాల జగదీశ్‌చందర్‌రెడ్డి, నాయకులు లింగాజీ, మేకల నరేందర్, తోట కూర రమేశ్, శ్రవణ్‌కుమార్, సురేశ్ పాల్గొన్నారు.

సీఎల్ఏటీలో శ్రీజాతవేదకు 363వ ర్యాంకు

నయీంనగర్, డిసెంబర్ 8 : హనుమకొండలోని శ్రీనివాస కాలనీలో నివాసం ఉండే ఎన్న మనేని శ్రీనివాసరావు, కవిత దంపతుల కుమార్తె శ్రీజాతవేద కామన్ లా అడ్మిషన్ టెస్ట్(సీఎల్ఏటీ)లో ఆలిండియా 363వ ర్యాంకు సాధించింది. దేశ వ్యాప్తంగా 80 వేల మంది ఈ పరీక్షకు హాజరయ్యారు. శ్రీజాతవేద ప్రతిభ నిరూపించడం విశేషం.

నేడు బల్దియా గ్రీవెన్స్

వరంగల్, డిసెంబర్ 8 : గ్రేటర్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరిస్తామని తెలిపారు.

పండ్ల షాపుల్లో చోరీలు

నయీంనగర్, డిసెంబర్ 8 : హనుమకొండ, కాజీపేట పోలీసు స్టేషన్ల పరిధిలో రోడ్ల పక్కన ఉన్న పండ్ల షాపుల్లో ఆరు నెలలుగా కొందరు వ్యక్తులు దొంగతనాలు చేసి పండ్ల యజమానులకు నిద్రలేకుండా చేస్తున్నట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు నిర్లక్ష్యంగా ఉండడంతో అదే అదనుగా భావించి దొంగతనాలు చేస్తున్నట్లు పలువురు తెలిపారు. రాత్రి సమయంలో పోలీసులు తమ డ్యూటీలను సరిగ్గా నిర్వర్తిస్తే ఇటువంటి ఇబ్బందులు ఎదురుకావని చెబుతున్నారు. విధులను సక్రమంగా నిర్వర్తించి తమను అన్యాయం జరుగకుండా చూడాలని పలువురు షాపు యజమానులు కోరుతున్నారు.

యువతి అదృశ్యం

మడికొండ, డిసెంబర్ 8 : యువతి అదృశ్యమైన ఘటనపై మడికొండ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం కేసు నమోదైంది. ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ కథనం ప్రకారం.. కడిపికొండకు చెందిన సయ్యద్ కమరున్నీసా చిన్న కూతురు జేబాఫాతిమా పరీక్ష రాసేందుకు శనివారం హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లి తిరిగి రాలేదు. స్నేహితులు, బంధువుల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో ఆదివారం పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించింది. యువతి ఇంటి నుంచి వెళ్లేటప్పుడు పసుపు రంగు పంజాబీ డ్రెస్ వేసుకొందని, ఆచూకీ తెలిసిన వారు మడికొండ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

రహదారిపై డ్రైనేజీ నీటితో వాహనదారుల పాట్లు

పల్లగుట్టలోని వీధిలో రహదారిపై డ్రైనేజీ నీరు

చిల్పూరు, డిసెంబర్ 8 : రహదారిపైనే డ్రైనేజీ నీరు నిల్వ ఉండడంతో వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్న దుస్థితి మండలంలోని పల్లగుట్టలో నెలకొంది. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆ రోపించారు. వివరాల్లోకి వెళ్తే.. పల్లగుట్టలోని రహదారిపై కొద్ది రోజులుగా డ్రైనేజీ నీరు రోడ్డుపైకి వస్తున్నది. ప్రస్తు తం గ్రామ సర్పంచ్‌లు లేకపోవడంతో స్పెషల్ ఆఫీసర్ పర్యవేక్షణలోనే పాలన కొనసాగుతున్నది. ఇదే రహదారిపై నుం చి నిత్యం చిల్పూరు, క్రిష్టాజిగూడెం, ఫతేపూర్, గార్లగడ్డ తండ, మల్లన్నగండి ప్రాంతాలను ప్ర యాణికులు వెళ్తుంటారు. మురుగు కాల్వలో పూడిక పేరుకుపోవడంతో ఇళ్లలోని డ్రైనేజీ నీరంతా రోడ్డుపై వస్తున్నదని పలువురు తెలిపారు. దీనిపై అధికారులు పరిశీలించి డ్రైనేజీ నీరు రోడ్డుపైకి రాకుండా చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి సాదం రమేశ్ కోరారు.

గురుకుల పాఠశాలల్లో సమస్యలపై సర్కారు నిర్లక్ష్యం వీడాలి

నయీంనగర్, డిసెంబర్ 8 : గురుకుల సమస్యలపై సర్కారు నిర్లక్ష్యం వీడాలని కేయూ అధ్యక్షుడు, గురుకుల బాట ఇన్‌చార్జి బైరపాక ప్రశాంత్ అన్నారు. కేయూలో హనుమకొండ, వరంగల్ గురుకుల బాట బాధ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గురుకుల బాట కార్యక్రమం నవంబర్ 30వ తేదీ నుంచి డిసెంబర్ 8వ తేదీ వరకు నిర్వహించామన్నారు. గురుకులాల్లో ఉన్న అనేక సమస్యలను గుర్తించామని, వివరాలను నివేదిక రూపంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో వేసిన కమిటీకి అందజేస్తామన్నారు. ఈ విద్యాసంవత్సరం మొదలై ఆరు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ హాస్ట ల్ విద్యార్థులకు పుస్తకాలు, బెడ్‌షీట్స్, డ్రెస్సులు రాష్ట్ర ప్రభుత్వం అందించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. చలికాలంలో కనీసం దుప్పట్లు ఇవ్వకుండా పేద విద్యార్థులపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుండడం సరి కాదని పేర్కొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

కొడకండ్ల, డిసెంబర్ 8 : ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జర్నలిస్టుల కాలనీ గుట్ట వద్ద నిర్మించనున్న ఆయ్యప్ప స్వామి ఆలయానికి ఆమె శంకుస్థాపన చేశారు. అనంతరం వేదపండితుల మంత్రోత్సణాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యశస్వినీరెడ్డి మాట్లాడుతూ దేవుడి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో భాగమైన కొడకండ్ల మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆమె వివరించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రసిద్ధ మహాదేవాలయంలో యశస్వినీరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

సోమేశ్వరాలయంలో పూజలు చేస్తున్న బాలనంద సరస్వతి

సోమేశ్వరాలయంలో బాలనంద సరస్వతి పూజలు

పాలకుర్తి, డిసెంబర్ 8: మండల కేంద్రంలోని సోమేశ్వర లక్ష్మీనర్సింహ స్వామి ఆలయాన్ని నైమిషారణ్య పీఠాధిపతి (ఇచ్ఛాపురం) బాలనంద సరస్వతి స్వామిజీ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా హరిహరులకు ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు అర్చకులు స్వామిజీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్రంలో 100 ఆలయాల పర్యటనలో భాగంగా స్వామిజీ ఇక్కడికి వచ్చారని పూజారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు దేవగిరి అనిల్‌శర్మ, రమేశ్ శర్మ, సునీల్‌శర్మ, మత్తగజం నాగరాజుశర్మ, శ్యాంశర్మ, సంతోష్‌శర్మ, సిబ్బంది ముంజాల రాములు పాల్గొన్నారు.

లక్నవరం సరస్సు వద్ద ఉపాధ్యాయులతో విద్యార్థులు

విజ్ఞాన యాత్రలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

బచ్చన్నపేట, డిసెంబర్ 8 : మండలంలోని దబ్బగుంటపల్లిలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు ఆదివారం విజ్ఞాన విహార యాత్రకు వెళ్లారు. ఆదిరెడ్డి మెమోరియల్ అకాడమీ చైర్మన్ కల్నల్ డాక్టర్ సీ నరేందర్ రెడ్డి సహకారంతో ములుగు జిల్లా రామప్ప, లక్నవరం, వరంగల్ నగరంలోని భద్రకాళి ఆలయం, వేయిస్తంభాల గుడిని సందర్శించారు. చారిత్రక ప్రదేశాల ప్రాధాన్యత, సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, అమీర్, గొట్టే కనకయ్య, శ్రీవిద్య, దీక్షిత, మమత పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కిందపడి వ్యక్తి మృతి

బచ్చన్నపేట, డిసెంబర్ 8 : వ్యవసాయ భూమిలో ట్రాక్టర్‌తో దున్నుతుండగా ప్రమాదవశాత్తు కిందపడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని కట్కూర్‌లో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిసిన వివరాల ప్రకారం.. కట్కూర్ గ్రామానికి చెందిన మ్యాక లింగం(37) తన వ్యవసాయ బావివద్ద పొలాన్ని ట్రాక్టర్‌తో దున్నుతున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు లింగం ట్రాక్టర్‌పై నుంచి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామలోని జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

వరంగల్, డిసెంబర్ 8 : సీఎం కప్-2024 పోటీలకు వరంగల్, ఖిలా వరంగల్ మండలాల పరిధిలోని 14 సంవత్సరాలు దాటిన క్రీడాకారులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని గ్రేటర్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి తెలిపారు. వరంగల్ మండల పరిధిలోని వారు ఓ సిటీ గ్రౌండ్, ఖిలా వరంగల్ మండల పరిధి క్రీడాకారులు ప్రభుత్వ జూనియర్ కళాశాల, హైస్కూల్ మైదానంలో నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. 9న పేర్లు నమోదు చేసుకొని 10 నుంచి 12 తేదీ వరకు జరిగే వాలీబాల్, ఖో ఖో, కబడ్డీ, యోగ, అథ్లెటిక్స్, ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొనాలని కోరారు. పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు.

కారును తప్పించబోయి

చెట్టును ఢీకొన్న డీసీఎం

డీసీఎం వ్యాన్ డ్రైవర్ మృతి

ఘటనా ప్రదేశం వద్ద సహాయక చర్యల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాక